# India-France-UAE Trilateral Focal Points' Meeting

February 06, 2023

---

# భారత్-ఫ్రాన్స్-యూఏఈ త్రైపాక్షిక ఫోకల్ పాయింట్స్ సమావేశం

ఫిబ్రవరి 06, 2023

1. విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ వినయ్ మోహన్ క్వాత్రా 2023 ఫిబ్రవరి 05-07 మధ్య ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటన సందర్భంగా భారత్-ఫ్రాన్స్-యూఏఈ త్రైపాక్షిక చర్చలకు సంబంధించిన ఫోకల్ పాయింట్స్ సమావేశంలో పాల్గొన్నారు. మూడు దేశాల విదేశాంగ మంత్రులు 2022 సెప్టెంబర్‌లో దీన్ని ఆవిష్కరించారు.

2. 2023 ఫిబ్రవరి 04న ఫోన్ కాల్ సంభాషణ సందర్భంగా భారత్-ఫ్రాన్స్-యూఏఈ విదేశాంగ మంత్రులు అంగీకరించిన మార్గదర్శ ప్రణాళిక, వారు జారీ చేసిన సంయుక్త ప్రకటనకు కొనసాగింపుగా ఇందులో మూడు ప్రధాన అంశాలపై చర్చించారు. భారత్, ఫ్రాన్స్ మరియు యూఏఈ మధ్య గల పటిష్టమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాలను వినియోగించుకుని రక్షణ, ఇంధనం మరియు పర్యావరణం, నవకల్పనలు మరియు ప్రజల ఎక్స్ఛేంజ్ వంటి అంశాలు సహా సహకారాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు తీసుకోతగిన ఆచరణాత్మక చర్యల గురించి చర్చించారు. తరచుగా సంప్రదింపులు జరపాలని, త్రైపాక్షిక మార్గదర్శ ప్రణాళిక పురోగతిని సమీక్షించాలని వారు నిర్ణయించారు.

**ప్యారిస్**
**ఫిబ్రవరి 06, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.